కొనుగోలు కేంద్రాలతో లబ్ధి



రఘునాథపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీఓ రాజేందర్



చిల్పూరు: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వేణుగోపాల్

రఘునాథపల్లి: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలతో రైతులకు లబ్ధి చేకురుతుందని డీసీఓ రాజేందర్ అన్నారు. సోమవారం మండలంలోని కంచనపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీఓ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి క్వింటా ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ 2203, సాధారణ రకానికి రూ 2,183 చొప్పున మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. సీఈఓ ప్రశాంత్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తరిగొప్పుల: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ సీఈఓ వెంకటయ్య అన్నారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని బొత్తలపర్రె గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్, ప్రజ్ఞాపురం మల్లయ్య, శివకుమార్, కేంద్రం ఇన్‌చార్జ్ రాజ్‌కుమార్, వీరస్వామి, రాజు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



నర్మెటలో..

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

చిల్పూరు: రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించేందుకే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అని నోడల్ అధికారి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని దేశాయితండా గ్రామంలో స్టేషన్‌ఘన్‌పూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు. పీఏసీఎస్ సీఈఓ ముగ్దుంఅలీ, ఏఈఓ గుగులోత్ వినయ్, రైతులు స్వామి నాయక్, శ్రీనివాస్, భూక్య రాజు, హేమ రైతులు పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీఈఓ కొన్నె వెంకటయ్య, ఆర్ఐ సాయిబాబు అన్నారు. పీఏసీఎస్ ఆవరణలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సోమవారం ప్రారంభించిన వారు మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు. క్వింటా ధాన్యం ఏ గ్రేడుకు రూ. 2,260 లు, బి గ్రేడుకు రూ. 2,240 లుగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రజ్ఞాపురం మల్లయ్య, ఐలేని కేశవరెడ్డి, గణేష్, సురేష్, రైతులు ఇమ్మడి గాల్ రెడ్డి, తాండ్ర కమలాకర్ రెడ్డి, కొన్నె జగ్గులు, చొడవరపు శ్రీనివాస్, హమాలీ సంఘం పాల్గొన్నారు.



తరిగొప్పులలో.. వెంకటయ్య

క్లుప్తంగా

కడియం శ్రీహరిని కలిసిన నాయకులు



రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఆయన కూతురు కడియం కావ్యను సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు. హనుమకొండలో కడియం నివాసంలో నిడిగొండ, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్లు, గంగిడి నర్సింహారెడ్డి, చీమలపాటి రవీందర్‌జీ, ఎంపీటీసీ పేర్ని ఉషారవి, జిల్లా నాయకులు జి నరేందర్‌రెడ్డి, గాదె మహేందర్‌రెడ్డిలు భేటీ అయ్యారు. కాంగ్రెస్‌లో చేరడంపై వారు అభినందించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలని, గెలుపు కోసం కృషి చేయాలని కడియం సూచించినట్లుగా వారు తెలిపారు.

ఎంపీ అభ్యర్థిని కలిసిన నాయకులు



బచ్చన్నపేట: భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను మండల కురుమ సంఘం నాయకులు కలిశారు. సోమవారం ఆయన గృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాలతో సన్మానించారు. నాయకులు జూకంటి కిష్టయ్య, ఎంటె శ్రీనివాస్, కరికె కర్ణాకర్, మీస శ్రీనివాస్, రమేష్, బియ్య అశోక్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్



చిల్పూరు: నిత్యం ప్రజలు తిరిగే చోట ఇంటి గేట్ ఎదుట ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ ఉందని.. ప్రమాదం జరిగాక అధికారులు స్పందిస్తారా అని ఇంటి యజమాని తీగల మహేందర్ ప్రశ్నించారు. మండలంలోని తీగల తండాలో ఇటీవల కొత్త విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేశాక మినీ ట్రాన్స్‌ఫార్మర్ తన ఇంటి గేట్ ఎదుట ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసి వద్దని చెప్పినా వినకుండా కిందకు ఏర్పాటు చేశారన్నారు. దీంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందో అని భయాందోళనకు గురవుతున్నామన్నారు. అధికారులు స్పందించి ట్రా న్స్ ఫా ర్మ ర్‌ను వేరే చోటికి మార్చాలని కోరుతున్నాడు.

'కలెక్టర్ వ్యాఖ్యలు సరికాదు'



జఫర్‌గఢ్: సీపీఎం నాయకులపై కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే ప్రభుత్వం ఆయనపై చర్య తీసుకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించిన అంశాలపై రిటర్నింగ్ అధికారి అయిన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టరేట్‌కు సీపీఎం ప్రతినిధి బృందం వెళ్లి సీసీకి సమాచారం ఇస్తే అనుమతించలేదన్నారు. అనంతరం ఒక్కరికి అవకాశమిస్తే లోనికెళ్లిన సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డిపై కలెక్టర్ దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. కాట సుధాకర్, నల్లతీగల శ్రీనివాస్, ఎండి ఎక్బాల్, శ్రవణ్, సాంబరాజు పాల్గొన్నారు.

దూడ అపహరణ

బచ్చన్నపేట: వ్యవసాయ బావి వద్ద కట్టేసిన దూడను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన మండలంలోని కొన్నె గ్రామంలో ఆదివారం జరిగింది. గ్రామస్తులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు యాట సాగర్ తన వ్యవసాయ బావి వద్ద ఆవు, దూడను కట్టేసి రాత్రి ఇంటికొచ్చాడు. ఉదయం వెళ్లి చూసేసరికి ఆవు, దూడ కనిపించలేదు. వాటికోసం వెతకగా ఆవు మాత్రమే కనిపించింది. గుర్తుతెలియని దుండగులు దూడను అపహరించుకెళ్లారని రైతు ఆవేదన వెలిబుచ్చాడు. దూడ విలువ రూ. 45 వేలు ఉంటుందని, ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు.

కారు బోల్తా

పాలకుర్తి: ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఎర్టిగా కారు బోల్తా పడింది. ఈ ఘటన మైలారం-విస్నూరు రోడ్డు మూలమలుపు వద్ద సోమవారం చోటుచేసుకుంది. ప్రమాదంలో కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై సాయి ప్రసన్న కు మార్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

స్మారక మందిరాలు పూర్తి చేయాలి

● కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలోని కవి బమ్మెర పోతన స్మారక మందిరాల నిర్మాణ పనులను పూర్తి చేయాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అవసరమైన నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. సోమవారం పాలకుర్తిలో ఎన్నికల అధికారి రోహిత్ సింగ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల కోసం నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈవీఎం వాడకం, పోలింగ్ విధులుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘణపూర్ ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశం, డీఈఈ జీవన్, ఈఈ హస్సేన్, రాకేష్ పాల్గొన్నారు.



ఎన్నికల శిక్షణ శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

'నవోదయ'కు కంచనపల్లి విద్యార్థి



రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన వల్లాల జగద్వీప్ అనే విద్యార్థి జవహర్ నవోదయలో సీటు సాధించాడు. రఘునాథపల్లి సెయింట్ మేరి హైస్కూల్‌లో విద్యాభ్యాసం చేసిన జగద్వీప్ 6వ తరగతి ప్రవేశానికి జవహర్ నవోదయలో సీటు సాధించడంపై సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

చేయూత



రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన నిరుపేదలైన ఐలయ్య-ఎల్లమ్మ దంపతుల కూతురు మమత వివాహం పురస్కరించుకొని ఉప్పల్ ఫౌండేషన్ చేయూత అందించింది. హైదరాబాద్ నాగోల్‌లో ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తన నివాసానికి రప్పించుకొని పేదరికానికి చెందిన ఆడబిడ్డ పెళ్లికి మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులు విరాళంగా సోమవారం అందజేసి దాతృత్వం చాటారు. ఈ సందర్భగా ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తకు యువతి తండ్రి ఐలయ్య కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు పోకల శివకుమార్, బ్రదర్ సురేష్ తదితరులు ఉన్నారు.

గెలిపిస్తే నిస్వార్థంగా పనిచేస్తా..

జనగామ రూరల్: ఎర్ర జెండానీడలో ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు చేస్తున్న తనను ఎంపీగా గెలిపిస్తే నిస్వార్థంగా పనిచేస్తా అని సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భువనగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజావ్యతిరేఖ విధానాలు అవలంబిస్తూ పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ప్రజలను దోచి కార్పొరేట్ శక్తులు పంచుతోందని అన్నారు. సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యుడు సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు అబ్బాస్, జిల్లా కార్యదర్శి కనకారెడ్డి, ప్రకాష్, రాజు, గోపి, విజేందర్, అహల్య, యాదగిరి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జహంగీర్

బాధిత రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుందర్‌రామిరెడ్డి

దేవరుప్పుల: సాగునీరు అందక ఎండిన వరిపొలాల బాధిత రైతులకు ఎకరానికి రూ. 25వేల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగునీరు లోపంతో ఆరుగాలం శ్రమించిన వరి పంట చేతికి అందక అవస్థలు పడుతున్న అన్నదాతలపై కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధుల అపహాస్య వ్యాఖ్యలు తగవని అన్నారు. ఇరవై రోజుల కిందట మాజీ మంత్రి దయాకర్‌రావు ధారావత్‌తండా ప్రాంతాన్ని సందర్శించి సాగునీటి సరఫరా లోపంపై మాట్లాడితే స్పందించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నీళ్లు అందివ్వలేకపోయామని క్షమాపణ చెప్పడాన్ని స్వాగతించామన్నారు. ఇలాంటి క్రమంలోనే తెలంగాణ వ్యాప్తంగా రైతాంగాన్ని ఆదుకోవడానికి మాజీ సీఎం కేసీఆర్ బయలు దేరే క్రమంలో ఇక్కడి రైతుల అవస్థలు తెలుసుకుంటే కాంగ్రెస్‌లో గుబులు పుట్టి అనుచిత, అసత్య ఆరోపణలు చేయడం విచారకరమన్నారు. సకాలంలో సాగునీరు అందించని కాంగ్రెస్ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలన్నారు. బీఆరెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, సీనియర్ నాయకులు బస్వ మల్లేషమ్,జోగు సోమనర్సయ్య, వంగ అర్జున్, హన్మంతు, బొందుగుల సోమయ్య, నర్సింహ్మలు, కొండాజీ,నగేష్,ఆనంద్, నవీన్, రమేష్ ,కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సింగరాజుపల్లిలో యువతి అదృశ్యం

● అనుమానిత వ్యక్తి ఇంటిపై దాడి
● పరస్పర ఫిర్యాదు మేరకు కేసు నమోదు

దేవరుప్పుల: ఓ యువతి అదృశ్యంపై అనుమానిత వ్యక్తి ఇంటిపై దాడులు చేయగా పరస్పర బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఎస్. చెన్నకేశవులు తెలిపారు. వివరాళ్లోకెళ్తే మండలంలోని సింగరాజుపల్లిలో రాపాక శ్రీశైలం కూతురు శ్రీజ (21) సోమవారం తెల్లవారు జాము నుంచి కనబడడంలేదు. ఇదే గ్రామానికి చెందిన రొడ్డ సూర్యచంద్ర తీసుకెళ్లి ఉంటాడనే అనుమానంతో సదరు వ్యక్తి ఇంటిపై యువతి కుటుంబ సభ్యులు రాత్రి దాడిచేసి సామగ్రి ధ్వంసం చేయడమేగాక తల్లి రొడ్డ లక్ష్మిని చితకబాదారు. ఈ సంఘటనలో యువతి అదృశ్యంతో పాటు ఇంటిపై దాడి చేసి కొట్టడంపై పరస్పరం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై పేర్కొన్నారు.



అనుమానితవ్యక్తి ఇంటిపై దాడిలో ధ్వంసమైన ఫర్నిచర్

చలివేంద్రం ప్రారంభం

తరిగొప్పుల: దామెర పీటర్ సహకారంతో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీటర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా వేసవి కాలం దృష్ట్యా ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో దామెర మైఖేల్, ఎర్రవెల్లి పోషయ్య, దామెర థామస్, ప్రసాద్, ఇంద్రారెడ్డి , కొయ్యడ రాజు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభంలో పీటర్, యూత్ సభ్యులు

'ప్రజాపాలన'పై విమర్శలు తగవు



మాట్లాడుతున్న అనిల్‌కుమార్

● యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనిల్

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తున్న క్రమంలో ఆత్రుతతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిపై బీఆర్ఎస్ నాయకుల విమర్శలు తగవని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప్పుల అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు నెలలు కాకముందే తమ ప్రభుత్వాన్ని బద్నాం చేసేప్రక్రియ సరికాదన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు రెడ్డి రాజుల రమేష్, మానసంపల్లి మహేందర్, తోటకూరి రమేష్, కిష్టయ్య. కొంగ అశోక్, భూక్య మల్లేష్, పులిగిల్ల సోమ నరసయ్య, గొడిశాల శ్రీను, బోనగిరి శీను, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్బీఐ వార్షికోత్సవం

జనగామ రూరల్: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వార్షికోత్సవాన్ని జిల్లా కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద కరెన్సీపై అంబేడ్కర్ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరుపోతుల పరశురామ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడారు. నాయకులు పిడుగు ఆశీర్వాదం, తిప్పారపు ప్రసాద్, ఎల్లేష్, రఘు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న పరశురామ్, నాయకులు

క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

కొడకండ్ల: శరీరదారుఢ్యానికి, మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని కొడకండ్ల బ్లాక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని రామన్నగూడెం గ్రామ యువ బంజారా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నరేష్‌నాయక్ స్మారకార్థం నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడోత్సవాలను నిర్వహించడం ద్వారా గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభ, నైపుణ్యాన్ని చాటుకొనే అవకాశం ఉంటుందన్నారు. క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతుఆయని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు సోమనర్సయ్య, రవిందర్, సోమన్న, యాకూబ్‌నాయక్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

జఫర్‌గడ్: ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని డీఈఓ రాము అన్నారు. సోమవారం మండలంలోని తిమ్మంపేట ఉన్నత పాఠశాలలోని బయోసైన్స్ ఉపాధ్యాయుడు ఇనుగాల ఇంద్రసేనా రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంద్రసేనారెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ 3 దశాబ్దాలకుపైగా ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దిన ఇంద్రసేనారెడ్డి సేవలు గొప్పవని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రం నర్సింహారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మంగు జయప్రకాష్‌తోపాటు తదితరుల పాల్గొన్నారు.



ఇంద్రసేనారెడ్డిని సన్మానిస్తున్న డీఈఓ రాము

రాజకీయ ఉనికి కోసమే బీఆర్ఎస్ 'సందర్శనలు'



దేవరుప్పుల: మాట్లాడుతున్న శ్రీరాములు



బచ్చన్నపేట: మాట్లాడుతున్న బాల్‌రెడ్డి

దేవరుప్పుల: పార్లమెంట్ ఎన్నికల్లో రాజకీయ ఉనికి కోసం బీఆర్ఎస్ సందర్శనలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజాతీర్పును గౌరవించాల్సిన మాజీ మంత్రి దయాకర్‌రావు తన ఉనికి కోసం ఎండాకాలంలో కొన్ని ప్రాంతాల్లో వచ్చే కరవును భూతద్దంలో చూపిస్తున్నారని విమర్శించారు. ధారావత్‌తండాలో కొంత శాతం ఎండిపోయిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ పార్టీ టూరిస్టు స్పాట్‌గా వాడుకుంటుందని ఎద్దేవచేశారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ ధర్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు, ఎస్సీ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు నాగరాజు, సజ్జన్, మండల నాయకులు ఓడపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేసీఆర్

బచ్చన్నపేట: అధికారం పోయే సరికి కటకటాల పాలు అవుతామనే భయంతో పర్యటనల పేరుతో మాజీ సీఎం కేసీఆర్ తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌ఛార్జీ నూకల బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జంగిటి విధ్యానాథ్, దేవస్థాన డైరెక్టర్ బైరగోని కనుకయ్యగౌడ్, దిడ్డిగ రమేష్, నరేష్, కొక్కల కొండ బాబు, రమేష్, అఖిల్‌మాల పాల్గొన్నారు.

రైతుల సంక్షేమాన్ని విస్మరించిన మాజీ సీఎం

బచ్చన్నపేట: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పదవి పోయాక రైతులు గుర్తుకు వస్తున్నారని అధికారంలో ఉన్నప్పుడు వారి సంక్షేమాన్ని విస్మరించారని ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. గత సంవత్సరం వడగళ్ల వర్షానికి చేతికి వచ్చిన పంటలు, పండ్ల తోటలు దెబ్బతింటే రెవెన్యూ అధికారులతో సర్వేలు చేయించి ఎరానికి వరి పంటకు రూ.10 వేలను ప్రకటించి ఆ డబ్బులు పదవిపోయే వరకు కూడా ఇవ్వలేదన్నారు. అలాగే రైతుల పంటల రుణ మాఫీని వంద శాతం చేయలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అన్నదాతలను పట్టించుకోని కేసీఆర్ ఇప్పుడు పంటలు ఎండినాయని పరామర్శలకు రావడం ఎంత వరకు సమంజసమని విమర్శించారు.

సమావేశానికి తరలిన బీఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి: హనుమకొండ చింతగట్టులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశానికి పలు గ్రామాల నుంచి పార్టీ నాయకులు సోమవారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీర్, జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మాజీ సర్పంచ్‌లు, నాయకులు ఉన్నారు.

బెల్ట్‌షాపులపై దాడి..



లింగాలఘణపురం: మండలంలోని చీటూరులో సోమవారం రాత్రి ఎస్సై చింత రాజు బెల్టు షాపులపై దాడి చేసి రూ.23,500 విలువైన మద్యంను సీజ్ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.